


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 278. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.22.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## మచ్చలేని మహానేత వీఎస్ అచ్యుతానందన్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: దేశ రాజకీయాల్లో మచ్చలేని మహానేత వీఎస్. అచ్యుతానందన్ అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరోసభ్యులు బీవీ.రాఘవులు చెప్పారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన ఆదర్శాలను పాటిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని చెప్పారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో అచ్యుతానందన్ చిత్రపటానికి బీవీ.రాఘవులు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన వారిలో ఆయనొకరని గుర్తుచేశారు. ఆ 32 మందిలో చివరన మరణించిన వారు అచ్యుతానందనే అని అన్నారు. జీవితంలో ఆటుపోట్లు ఎదురైనా సైద్ధాంతిక, ప్రజా పోరాటాల్లో రాజీపడని వ్యక్తి వీఎస్ అని చెప్పారు. దేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో తనదంటూ ఒక ముద్ర వేసిన నేత అనీ, సైద్ధాంతిక అంశాలపై రివిజనిస్టుల ధోరణిని ప్రశ్నించి పోరాడిన వారిలో ఒకరని అన్నారు. తన 17 ఏండ్ల ప్రాయంలోనే ప్రజాపోరాటాల్లో పాలుపంచుకున్నారని గుర్తుచేశారు. కేరళలో భూస్వామ్య వ్యతిరేక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పున్నప్రవాయిలార్ పోరాటంలో పాలుపంచుకున్న విషయాన్ని గుర్తుచేశారు. కేరళలో పేద ప్రజలకు భూములను పంచారనీ, పదిసెంట్ల ఇంటి స్థలాలను ఇచ్చారని వివరించారు. కేరళలో కమ్యూనిస్టులతో పాటు అన్ని పార్టీల, సామాజిక తరగతుల వారితోనూ గౌరవింపబడ్డ, మన్ననలు అందుకున్న మహౌన్నత వ్యక్తి అని కొనియాడారు. ఎమర్జెన్సీ కాలంలో తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొన్న నేతల్లో వీఎస్ ఒకరన్నారు. కేరళలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కమ్యూనిస్టు ఉ



ద్యమాన్ని తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు. పలువురు ముఖ్యనేతలతో ఆయన వేసిన బీజాలే అక్కడ పార్టీ బలంగా ఉండటానికి కారణమని చెప్పారు. ఇక్కడ సుందరయ్య లాగానే కేరళలో మన్ననలు అందుకున్న ముగ్గురు, నలుగురు నేతల్లో వీఎస్ ఒకరన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్, పి.ప్రభాకర్, బండారు రవికుమార్, మాజీ ఎంపీ మిడియం బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బాబూరావు, టి.స్కైలాబ్‌బాబు, పి.ఆశయ్య, ఉడుత రవీందర్, సీనియర్ నాయకులు పి.రాజారావు, అరిబండి ప్రసాదరావు, వంగూరు రాములు, పాల్గొన్నారు.

## ఏటీసీల్లో ఫార్మా, లైఫ్ సైన్సెస్ కోర్సులు

అమృత్ తెలంగాణ: పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ)లో ఫార్మా, లైఫ్‌సైన్సెస్ కోర్సులతో పాటు ఆధునిక శిక్షణ అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ రైజింగ్–2047కు అనుగుణంగా ఏటీసీల అభివృద్ధి, పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కోర్సులు, పనుల పురోగతిపై సీఎం ఈ సందర్భంగా వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో మూడు దశల్లో 111 ఏటీసీలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్టు సీఎంకు అధికారులు వివరించారు. ఫేజ్–1లో 25, ఫేజ్–2లో 40, ఫేజ్–3లో 46 ఏటీసీలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు 49 ఏటీసీలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. నిర్దేశిత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సీఎం వారికి సూచించారు. సకాలంలో ఏటీసీలను పూర్తి చేసేందుకు అవసరమైతే నైపుణ్యం కలిగిన నిర్మాణ సంస్థల సహకారం తీసుకోలన్నారు. జీనోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫార్మా,



బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందించే కోర్సులను ఏటీసీల్లో నిర్వహించాలన్నారు. దానికి అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఏటీసీల పనుల పురోగతిపై తాను ఆకస్మిక తనిఖీ చేస్తాననీ, తప్పులు దొర్లితే చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు.

## గురుకులాల సమస్యలు పరిష్కరించాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గడిచిన 48 గంటల్లో మంచిర్యాల గిరిజన ఆశ్రమ పాఠశాల, సంగారెడ్డి జిల్లా, నారాయణ్ ఖేడ్, నాగల్‌గిద్ద మోడల్ పాఠశాల, నాగర్‌కర్నూల్ జిల్లా, పెద్ద కొత్తపల్లి గురుకుల పాఠశాల, జగిత్యాల రూరల్ మండలం, లక్ష్మీపూర్ గ్రామం గురుకుల పాఠశాల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని తెలిపారు. ఈ ఘటనలు కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని విమర్శించారు. ప్రతిపక్షాలపై నోరు పారేసుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోజు రోజుకీ దిగజారుతున్న గురుకులాల దీనస్థితి కనిపించడం లేదా? వరుసగా ఫుడ్ పాయిజన్లు జరిగి పదుల సంఖ్యలో విద్యార్థులు ఆస్పత్రి పాలవుతుంటే మనస్సు కరగడం లేదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కేసీఆర్ గురుతులు చెరిపేయాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి గురుకులాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుండటం చారిత్రక నేరమని పేర్కొన్నారు. సంకుచిత మనస్తత్వంతో దళిత, గిరిజన, బడుగు, మైనార్టీ వర్గాల పిల్లలు చదువుకునే గురుకులాల ఖ్యాతికి గ్రహణం పట్టిస్తుండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా తానే మానిటరింగ్ చేస్తానని బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, మీ మానిటరింగ్ ఏమైంది? విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండి మీరు చేస్తున్నదేమిటి? ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప,

రాష్ట్రంలో పరిపాలనను చక్కదిద్దడం చేతగాదా? 20 నెలల కాంగ్రెస్ పాలనలో పాము కాట్లు, ఆత్మహత్యలు, ఫుడ్ పాయిజనింగ్‌లతో 100కు పైగా గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోతే ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదు? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ గురుకులాల ఖ్యాతిని ఎవరెస్ట్ శిఖరం ఎత్తున నిలబెడితే.. రేవంత్ రెడ్డి అథఃపాతాళానికి దిగజార్చారని హరీశ్‌రావు విమర్శించారు.

## కోనేరు హంపికి శుభాకాంక్షలు చెప్పిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: జార్జియాలో జరుగుతున్న ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ లో తెలుగు తేజం, భారత గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి దూసుకుపోతోంది. వరల్డ్ కప్ సెమీస్ కు ఆమె చేరుకుంది. తద్వారా వరల్డ్ కప్ లో సెమీస్ కు చేరిన తొలి భారతీయ మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. నిన్న జరిగిన క్వార్టర్ ఫైనల్లో కోనేరు హంపి చైనాకు చెందిన యుక్సిన్ సాంగ్ పై 1.5–0.5 తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలో ఆమెకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కోనేరు హంపికి శుభాకాంక్షలు తెలియజేశారు. వరల్డ్ కప్ సెమీస్ కు చేరిన హంపికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని రేవంత్ అన్నారు. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ మహిళగా హంపి నిలవడం తెలుగు ప్రజలకు గర్వకారణమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. వరల్డ్ కప్ లో ఆమె ఘన విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. కోనేరు హంపికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.



# నిర్మల్ నుండి భైంసాకు ఇక ఫోర్ లైన్ జాతీయ రహదారి
# ఫలించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కృషి





రాదారికి అనుమతులు పొందిన దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జాతీయ రహదారుల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని అప్పట్లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తో పాటు, జిల్లాకు చెందిన బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపి ఢిల్లీలో కలిశారు. అయితే నిర్మల్ నుంచి భైంసాకు ఫోర్ లైన్ జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో నాలుగు వరుసల జాతీయ రహదారి రోడ్ల నిర్మాణానికి 15 రోడ్లకు 33 వేల 690 కోట్ల రూపాయల నిధులను కేటాయించింది. నిర్మల్ నుండి భైంసా వరకు ఇక నాలుగు వరసల రహదారి నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలతో పాటు ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కేంద్ర ప్రభుత్వానికి, మంత్రి నితిన్ గడ్కరికి కృతజ్ఞతలు చెప్పారు.

# మల్లాపూర్ దళిత సంఘాల నిరసన



మల్లాపూర్ అమృత్ తెలంగాణ జూలై 21 జగిత్యాల కిషనరావుపేట లో జరిగిన కుల దూహంకర హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కులనిర్మూలన పోరాట సమితి మల్లాపూర్ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది దీనిలో మల్లాపూర్ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

# జయశంకర్ జిల్లా ట్రస్మా ఎన్నికలు



కాటారం అమృత్ తెలంగాణ జూలై 21 వేకానంద హై స్కూల్ గారేపల్లి కాటారం భూపాలపల్లి జయశంకర్ జిల్లా ట్రస్మా జిల్లా సర్వసభ్య సమావేశం మరియు ఎన్నికలు జరిగినవి ఈ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఎగ్జిక్యూటివ్ జనరల్ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వరరావు , వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్, రాష్ట్ర సలహాదారులు సంపత్, వైస్ ప్రెసిడెంట్ డానియల్ రాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ బోసాని బాలరాజు ,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి , పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా రవి , ఉప్పల్ మండల్ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, ఉప్పల్ మండల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు భూపాల్ పల్లి జయశంకర్ జిల్లా వివిధ మండలాల కరస్పాండెంట్ మిత్రులు పాల్గొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో పూర్వ కమిటీని రద్దు చేస్తున్నట్టు ప్రకటించి కొత్త కమిటీలకు ఎలక్షన్ కమిటీని ప్రకటించారు ఎలక్షన్ కమిటీ కన్వీనర్ గా ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఎన్ వెంకటేశ్వరరావు సభ్యులుగా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి మరియు రాష్ట్ర సలహాదారులు( జమ్మికుంట ) సంపత్ రావు ఆధ్వర్యంలో అధ్యక్ష పదవికి సంపత్ రావు, ప్రధాన కార్యదర్శిగా కార్తీక్ రావు కోశాధికారిగా నవీన్ ,ఉపాధ్యక్షులు మంజుల రెడ్డి సంయుక్త కార్యదర్శి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న అధ్యక్షులు సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి కార్తీక్ రావు, కోశాధికారి నవీన్ లను రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ప్రమాణ స్వీకారం చేయించి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరెడ్డి, వాసాల వెంకటేశ్వర్లు వివిధ పాఠశాల కరస్పాండెంట్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వర్షాకాలం కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి: రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి.







అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : సోమవారం సాయంత్రం హైదరాబాదు నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు మంత్రులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్షాకాలం కాలానుగుణ వ్యాధుల నియంత్రణ, వరదల నష్ట నివారణ చర్యలు, వ్యవసాయం, సాగునీరు, నూతన రేషన్ కార్డుల పంపిణీ, తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో భాగంగా సీఎం మాట్లాడుతూ, వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, తదితర వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున దోమల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అధిక వర్షాల వల్ల సంభవించే వరదల నష్టాలు నివారించేందుకు అధికారులు తగు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. వరదల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం కలుగకూడదన్నారు. ఈనెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు అన్ని జిల్లాలలో కలెక్టర్లు, జిల్లల ఇన్చార్జి మంత్రులు, శాసనసభ్యులు ప్రజలకు రేషన్ కార్డులను అందించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని చెప్పారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. రైతులకు అవసరమైన యూరియా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కృత్రిమ యూరియా, ఇతర ఎరువుల కొరత సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో ఆకస్మిక పర్యటనలు చేస్తూ ఉండాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వర్షాకాలం కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిరంతరం దోమలు, దోమల లార్వాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మెరుగైన పారిశుద్ధ్య పనులు నిర్వహించడం ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చునని తెలిపారు. అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులతో పాటు, అవసరమైన మందులన్నీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. ఈనెల 25వ తేదీ నుంచి జిల్లాలో మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను చేపట్టేందుకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారుల సమన్వయంతో రైతులకు పంటలకు అవసరమయ్యే సాగునీరును అందించాలని పేర్కొన్నారు. రైతులందరికీ సరిపడినంత యూరియా, డిఏపి, ఇతర ఎరువులను అందించాలని తెలిపారు. అన్ని ఎరువులు, మందుల దుకాణాలలో అందుబాటులో ఉన్న ఎరువులకు సంబంధించి వివరాలను ప్రదర్శించాలన్నారు. ఎరువులు పక్కదారి పడితే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. అధిక వర్షాల వల్ల అకాల వర్షాలు సంభవిస్తే వరద నష్టాలను నివారించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే జిల్లాలో విపత్తు నిర్వహణ బృందాలు (ఎన్డీఆర్ఎఫ్) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిపిఓ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, డిఎంహెచ్ఓ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, నీటిపారుదల శాఖ అధికారులు రవీందర్, అనిల్, గణేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు : ఆడే గజేందర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మల్లెపూల నర్సయ్య శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీగా నిబద్దతతో కష్టపడిన నాయకునికి దక్కిన గౌరవం అని మల్లెపూల నర్సయ్య ను గ్రంథాలయ చైర్మన్ గా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కచ్చితంగా పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు న్యాయం చేస్తామని తెలిపారు. నేను కూడా గ్రంథాలయాల్లో చదువుకొని సివిల్ ఇంజనీర్ గా ఉద్యోగం సాధించానని ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచన తో రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ప్రతీ ఏటా గ్రంథాలయల అభివృద్ధి కోసం 50 లక్షల రూపాయలు కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఏఎంసి చైర్మన్ కొమరం సత్యవతి కోటేశ్వర్ గారు ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్యాణ్ నారాయణ రెడ్డి బోథ్ ఏఎంసి చైర్మన్ బొడ్డు రంగారెడ్డి గారు అధికార ప్రతినిధి పశువుల చంటి గారు బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా ప్రవీణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి అధ్యక్షతన అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ - జిల్లాల పరిస్థితిపై సమీక్ష







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ముఖ్యమంత్రి (సోమవారం) సాయంత్రం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా నీటిపారుదల, వ్యవసాయ రంగం, విత్తనాల పంపిణీ, ఇన్‌పుట్‌ల లభ్యత, భారీ వర్షాల ప్రభావం, ఆరోగ్య సవాళ్లు, రేషన్ కార్డుల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష చేపట్టారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా , అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, సబ్ కలెక్టర్ యువరాజ్, ఇతర సంబంధిత శాఖల అధికారులు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ముఖ్యంగా చర్చించిన అంశాలు:

నీటిపారుదల: ప్రాజెక్టుల నుండి అవసరమైన మేరకు నీటి విడుదలపై సమీక్ష.

వ్యవసాయం: కాలానుగుణ వ్యవసాయ పరిస్థితులు, విత్తనాల లభ్యత, యూరియా వంటి ఇన్‌పుట్‌లు రైతులకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు.

భారీ వర్షాలు: ఇటీవల కురుస్తున్న వర్షాల ప్రభావం, వరదలు, నష్టంపై సమాచారం సేకరణ.

ఆరోగ్యం: వర్షాకాలంలో ఏర్పడే సీజనల్ రోగాల నివారణకు అవసరమైన మందులు, వైద్య సిబ్బంది సన్నద్ధతపై సమీక్ష.

రేషన్ కార్డుల పంపిణీ: ప్రస్తుత పంపిణీ కార్యక్రమం పురోగతి, లబ్ధిదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేయడంపై ఆదేశాలు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం అన్ని శాఖలు సమన్వయంగా పని చేస్తూ రైతులకు, పౌరులకు అవసరమైన సేవలు సమర్థవంతంగా అందించేందుకు జిల్లాలో చర్యలు తీసుకుంటున్నామని, యూరియా కు సంబంధించి సలహాలు సూచనలకు 8977741771 కాల్ చేయవచ్చునని,

భారీ వర్షాలకు సంబంధించి సలహాలు సూచనలకు 18004251939 టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతీ రోజూ వ్యవసాయ శాఖకు సంబంధించి స్టాక్ వివరాలు డిస్ప్లే చేయాలనీ, టోల్ ఫ్రీ నెంబర్ స్థానిక రైతువేదికల్లో, బస్టాండ్, కలెక్టరేట్ లలో ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు వర్షా ప్రభావం తో ఎలాంటి ఆస్తి, ప్రాణ, ట్రైబల్ ప్రాంతాల గిరిజనులకు, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మండలానికి ఒక అధికారిని నియమించాలని అన్నారు. రేషన్ కార్డులు ఈ నెల 25 వ తేది నుండి వచ్చే నెల 10 వ తేదీ వరకు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, చెరువులలో నీటి శాతం ఎంత ఉంది, తదితర ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని , సీజనల్ వ్యాదులు ప్రబలకుండా వైద్యాధికారులను అప్రమత్తం చేయాలనీ, డాక్టర్లు, మందులు అందుబాటులో ఉంచాలని, గ్రామాల్లో ఆశావర్కర్లు ఇంటింటికీ వెళ్లి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత గిరిజనుల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## అదిలాబాద్ జిల్లా గ్రంథాలయలి చైర్మన్ గా పదవీ బాధ్యతలను స్వీకరించిన నరసయ్య శుభాకాంక్షలు తెలియజేసిన తాజా మాజీ కౌన్సిలర్ అంబకంటి అశోక్ కుమార్ మాజీ జెడ్పీటీసీ సభ్యులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లెపూల నరసయ్య



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్‌లిఅదిలాబాద్ జిల్లా గ్రంథాలయలి చైర్మన్ గా పదవీ బాధ్యతలను స్వీకరించిన నరసయ్య శుభాకాంక్షలు తెలియజేసిన తాజా మాజీ కౌన్సిలర్ అంబకంటి అశోక్ కుమార్ మాజీ జెడ్పీటీసీ సభ్యులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లెపూల నరసయ్య బాధ్యతలను స్వీకరించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని సన్మానించనైనది భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి పాల్గొన్నారు

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలలో బీజేపీ వర్క్ షాప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు





మాట్లాడుతున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ బేల మండల్ న్యూస్ : బేల మండల కేంద్రంలో నిర్వహించిన వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పార్టీ నాయకులు సన్నద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బిజెపికి ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మరింత బలాన్ని ఇస్తే ప్రజా సమస్యలపై మరింత బలంగా పోరాటాలు చేపడుతామన్నారు. ఎన్నికల సమయంలో అమలు చేస్తున్న ఏ ఒక్క హామీని కూడా సరైన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంద్రాల నగేష్. మురళీధర్ . ఇంద్రజిత్. విజయ్ రాము సందీప్. తదితరులు పాల్గొన్నారు

# ముధోల్ లో రెండు తులాల బంగారం చోరి



ముధోల్ :అమృత్ తెలంగాణ: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని సాయి మాధవ్ నగర్ కాలనీలో సోమవారం మధ్యాహ్నం సమయంలో సాయినాథ్ కు చెందిన ఇంట్లో దొంగతనం జరిగింది. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం%ా% బాధితుడు సాయినాథ్ తనఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఉదయం వేరే గ్రామానికి వెళ్లారు .అయితే మధ్యాహ్నం వేళలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును దొంగలించారు. మధ్యాహ్నం 3.30గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి వచ్చిన బాధితుడు కుటుంబ సభ్యులు చూడగా తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో దొంగతనం జరిగినట్లు విషయాన్ని వెంటనే గ్రహించి ముధోల్ పోలీసులకు సమాచారం అందించారు ..ఈ విషయం తెలుసుకున్న ముధోల్ సిఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సెస్ లు హుటాహుటిన సంఘటన జరిగిన ఇంటిని పరిశీలించారు. పలు వివరాలను బాధితుడు నుండి అడిగి తెలుసుకున్నారు. బంగారు గొలుసు

విలువ సుమారు.రూ.2లక్ష ల వరకు ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

# బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ప్రతి సమస్య పై సరైన పరిష్కారం చూపాలని ఆదేశం.**
**జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 26 ఫిర్యాదుల స్వీకరణ.**
**సోమవారం ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**
**ఫోన్ ద్వారా సంబంధిత సిబ్బందికి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి, తమ పరిధిలో ఉండే ప్రతి ఒక్క సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించిన జిల్లా ఎస్పీ, దాదాపు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల సమస్యలను విని వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సమస్యల ను పరిష్కరించాలని ఆదేశాలను జారీ చేశారు. పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 26 ఫిర్యాదులు రాగా ఓపికగా సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లా ఎస్పీ వద్దకు వచ్చే ఫిర్యాదులలో భూ సమస్యలలో కుటుంబ సభ్యుల మోసం, నకిలీ రిజిస్ట్రేషన్లు, డబల్ రిజిస్ట్రేషన్ లతో మోసం చేసే వ్యక్తుల పై ఫిర్యాదు లు అందాయని వాటిపై సరైన ఆధారాలతో కేసులను నమోదు చేయాలని తెలిపారు. తదుపరి జిల్లాలో వివిధ కారణాలతో పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులపై మరియు భార్యాభర్తల సమస్యలపై మరియు కుటుంబ కలహాలు, తండ్రి కొడుకుల సమస్యల ఫిర్యాదులు, వడ్డీ వ్యాపారుల సమస్యలు, భూ సమస్యలు వాటి పరిష్కారానికి జిల్లా ఎస్పీకి ప్రజలు సంప్రదించడం జరిగింది. ప్రతి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజున నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సమస్యలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు సమర్పించవచ్చని



తెలిపారు. సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీకి వాట్సప్ ద్వారా సమాచారం అందించాలంటే లేదా ఫిర్యాదు చేయాలంటే 8712659973 నెంబర్ కు సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు

## ఉత్తర్వులను తుంగలో తొక్కిన డిఈ ఓ.



జన్నారం :అమృత్ తెలంగాణ: ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు పాలదర్శకంగా నిర్వహించాలని ఉద్దేశంతో జారీ చేసిన సర్దుబాటు ఉత్తర్వులను అతిక్రమించి తన ఇష్టానుసారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్ అన్నారు. సోమవారం జన్నారం ప్రెస్ క్లబ్ లో పత్రికా విలేకరులతో మాట్లాడారు. విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల ప్రయోజనాలనే దృష్టిలో పెట్టుకొని సర్దుబాటును చేసినట్లు ఈ ఉపాధ్యాయ సర్దుబాట్లు ఉన్నాయన్నారు.. కొన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న కూడా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయకపోవడం విస్మయానికి గురిచేస్తుందన్నారు.

జన్నారం మండలంలోని అత్యధిక విద్యార్థులు ఉన్న ప్రాథమిక కొన్నత పాఠశాలలు రేండ్లగూడ, ఇంధన్ పెల్లి ధర్మారం పాఠశాలలో స్కూల్ ఉపాధ్యాయులు ,భాష ఉపాధ్యాయులు పక్క మండలాల్లో మిగులు ఉపాధ్యాయులు ఉన్నా కూడా సర్దుబాటు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. సర్దుబాటు ఉత్తరువు సంఖ్య 25 ప్రకారం మిగులు ఉపాధ్యాయులు పనిచేస్తున్న మండలాలలోనే ఖాళీ లేకుంటే పక్క మండలాలలో లేకుంటే జిల్లాలో ఎక్కడైనా సర్దుబాటు చేయాలనే ఉత్తర్వులున్నాయ కానీ మంచిర్యాల జిల్లా విద్యాధికారి సర్దుబాటు ఉత్తర్వులను పక్కన పెట్టి మండలంలో మిగులు ఉపాధ్యాయులు ఉన్నా కూడా దూర ప్రాంతంలో నుండి ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం లో అనేక అక్రమాలు చేస్తున్నాడన్నారు.

లక్షట్ పేట్ మండల్ కి పక్క మండలమైన దండేపల్లి లో అదనపు ఉపాధ్యాయులు ఉన్నా కూడా కోటపల్లి నుండి స్కూల్ అసిస్టెంట్ ను నుండి కేటాయించారు. ఇదే మాదిరిగా చెన్నూరు నుండి మందమర్రి కి , మండలంలో మిగులు ఉపాధ్యాయులు ఉండగా పక్క మండలం మండలం నుండి లక్షట్ పేట్ మండలం కి చెన్నూరు మండలం నుండి మందమర్రి మండలానికి తాండూర్ మండలం నుండి మంచిరాల మండలానికి రేచిని నుండి మంచిర్యాల మండలానికి ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ, నిబంధనలు అతిక్రమించి ఉన్నతాధికారాలను తప్పుదోవ పట్టించి సర్దుబాటు ప్రక్రియను నిర్వహించిన జిల్లా విద్యాశాఖ అధికారి పై శాఖ పరమ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు

పాఠశాల సందర్శన సమయంలో చిన్న చిన్న కారణాలకే ఉపాధ్యాయులకు షోకాజు నోటీలు జారీ చేస్తూ, తన ఆఫీసు చుట్టూ తెంపుకుంటూ కొంతమంది ఉపాధ్యాయులను ఏజెంట్లుగా పెట్టుకొని , ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఆదివాసుల సంక్షేమం, అభివృద్ధి కోసం దేశ ప్రధాని కృషి చేస్తున్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సోమవారం బేల మండలం బోరిగామ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంత బిజెపి లో చేరగా.. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఆదివాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలో నెలకొన్న రోడ్డు, మంచినీటి తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బోరిగామ గ్రామం పూర్తిగా ఆదివాసి గ్రామమని.. సంవత్సరంలోపు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. గ్రామంలో ఇల్లు లేని వారి వివరాలను తనకు అందించాలని సూచించారు. ఆదివాసి పివిటీజీ ల అభివృద్ధికి కేంద్రం

ప్రత్యేక నిధులను మంజూరు చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ బిజెపి నాయకులు సుభాష్ రమేష్ విజయ్. రాము. సురేష్. తదితరులు పాల్గొన్నారు

# ఇటీవల మరణించిన కుటుంబాలను పరమర్శించిన సంజయ్ కుమార్



శంకరపట్నం : అమృత్ తెలంగాణ: శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ గౌడ్ ఇటీవల కరెంట్ షాక్తో మరణించారు. సోమవారం బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, మృతి చెందిన రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు.ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.యుక్తవయసులోనే తిరిగిరాని లోకాలకు వెళ్లడం బాధాకరమన్నారు. తీవ్ర వేదనలో ఉన్న రాకేష్ భార్య, తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అలాగే, వారి పిల్లల చదువులకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, చింతగుట్ట గ్రామానికి చెందిన బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బొంతల సంపత్ తల్లి బొంతల నర్సవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. చింతగుట్ట గ్రామానికే చెందిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మల్లేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మల్లేష్ ను పరామర్శించి యోగక్షేమాలు కనుక్కున్నారు.ఈ పరామర్శలో జక్కని సంజయ్ కుమార్ వెంట నాయకులు ఆడెపు నర్సయ్య, కలకోట సమ్మయ్య, బంటు రాజు కుమార్, చల్లా రాజుతో పాటు రాకేష్ గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ముత్తిరెడ్డిగూడెంలో జీఎంపీఎస్ కరపత్రం ఆవిష్కరణ..





భువనగిరి : భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జిఎంపిఎస్ మండల కమిటీ సభ్యులు కూకుట్ల కృష్ణ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయగిరిలోని లింగభాసవ గార్డెన్ లో జరిగే గొర్రెల మేకల పెంపకం దారుల మహాసభలలో గొర్రెల కాపరుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు జక్కుల మల్లేష్, శెట్టి నరసింహ, జక్కుల కిష్టయ్య, మాకోల్ సత్తయ్య, నోముల కొమురయ్య, జక్కుల నరసింహ, కుకుట్ల పరమేష్, జక్కుల పెద్ద మల్లేష్, నోముల శంకర్, జక్కుల చిన్న మల్లేష్, బొడ్డు రాజు, చిట్టి సిరిసిల్ల, జక్కుల మహేష్, శివ, సందీప్ లు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ: కలెక్టర్



అమృత్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదికలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సిరిసిల్ల పట్టణంలోని అర్హులైన 2610 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 4527 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 21 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అవుతున్నాయని తెలిపారు.

అన్నిటికి కీలకం

రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, గుర్తింపు కోసం కూడా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. జిల్లాలో నూతనంగా 14 వేల లబ్ధిదారులకు రేషన్ అందించేందుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఎం సివిల్ సప్లై రజిత, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత: ఆది శ్రీనివాస్..



రుద్రంగి :అమృత్ తెలంగాణ: ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆయన రుద్రంగి మండలకేంద్రానికి చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు 4లక్షల 30 వేల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి,ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చెక్కులు మాంజరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు గండి నారాయణ, ఎర్రం గంగ నర్సయ్య, తర్రె లింగం, గడ్డం శ్రీనివాస్, పల్లి గంగధర్, గండి అశోక్, పిడుగు లచ్చిరెడ్డి, గుగ్గిళ్ల వెంకటేష్, సుర యాదయ్య, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల పైనే గ్రామాల్లో చర్చ



తంగళ్ళపల్లి : అమృత్ తెలంగాణ: రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇక గ్రామాల్లో వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలపై దృష్టి పెట్టారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఏ పార్టీ నాయకుల నోట విన్నా, రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయనే అంశంపైనే మాట వినిపిస్తుంది. రిజర్వేషన్లు మారుతాయా లేదా పాత వాటినే కొనసాగిస్తారా అనేది గ్రామాల్లో చర్చ జరుగుతుంది. స్థానిక సంస్థలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న నాయకుల్లో గుబులు రేపుతున్న ప్రశ్నలు. జిల్లాలోని ఏ గ్రామంలో చూసినా వీటి గురించే చర్చ జరుగుతుంది. ఎవరికి వారే అంచనాలు వేసుకుంటున్నారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ 42% పెంచుతున్నట్లు అసెంబ్లీలో తీర్మానం చేపట్టి ఇప్పటికే గవర్నర్కు ఆమోదం కోసం పంపించినట్లు అధికార పార్టీ వర్గాల సమాచారం.ఇప్పటికే స్థానిక సంస్థలకు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న నాయకులల్లో భయం పట్టుకుంది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఆలోచనలో పడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ఇతర పార్టీ నాయకులు కూడా రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయని చర్చించుకుంటున్నారు. ఎవరికివారు అంచనాలు వేసుకుంటున్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే వస్తే స్వయంగా, కొత్తగా మారితే మరొకరు ఉండాలని ఆలోచనలు కూడా నాయకులు చర్చలు సాగిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదేండ్లు రిజర్వేషన్లు ఉంటాయని ప్రకటించడంతో గ్రామాల్లో గతంలో హడావుడి చేసిన నాయకులు ప్రభుత్వం స్పష్టత వచ్చినప్పుడు ఆలోచనలు చేద్దామంటున్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికలు ఇచ్చిన హామీ అమలు చేస్తుందా అమలు చేస్తే, ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయనే ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్లు పెంచాలంటే తప్పనిసరిగా బీసీ గణన చేస్తే గానీ స్పష్టత రాదని అప్పటి వరకు రిజర్వేషన్లు పెంచే అవకాశం ఉండకపోవచ్చని వాదన కూడా వినిపిస్తుంది.

స్థానిక సంస్థల చర్చలే ప్రధాన అంశం

జిల్లాలోని ఏ గ్రామంలో చూసినా ఇప్పుడు ఆయా పార్టీల నాయకుల్లో మా పార్టీలో మా వర్గం నుంచి పలాన వ్యక్తి సర్పంచ్ అభ్యర్థి,పలాన వ్యక్తి ఎంపీటీసీ అభ్యర్థి అన్న మాటలు విని పిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యా పారం మందగించడంతో నాయకులు, కార్యకర్తలు అంతా ఖాళీగానే ఉన్నారు. వీరంతా ఇప్పుడు స్థానిక సంస్థలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయి, వస్తే ఎలా వివరించాలనే ఆలోచనలో పడ్డారు. ఎప్పుడైనా స్థానిక నగారం మోగే అవకాశం ఉండటంతో ఇప్పటినుంచి వారు సన్నద్ధమ వుతున్నారు. అంతేకాదు రిజర్వేషన్ల ప్రకారం కూడా జనరల్ అయితే ఒకరు ఎస్సీ, బీసీ అయితే వారి పార్టీలోని ఆయా కులాలకు చెందిన వారు ఉంటారని అంచనాలకు వస్తున్నారు. సోషల్ మీడియాలో రోజుకో రకంగా వస్తున్నా వార్తలతో మరింత చర్చ సాగుతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేవరకూ ఎదురు చూడాల్సిందేనని పలువురు చర్చించుకుంటున్నారు.


# కూలుతున్న రోడ్డు పక్క బావులు - పొంచి ఉన్న ప్రమాదం



గన్నేరువరం :అమృత్ తెలంగాణ: రాజీవ్ రహదారి గుండ్లపల్లి స్టేజి నుండి మండల కేంద్రం గన్నేరువరం మీదుగా పొత్తూరు వరకు జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో రోడ్డుపక్క బావులు, రక్షణ గోడలు విషయంలో ఆర్ అండ్ బీ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకుండా వాటికి నిధులు కేటాయించకపోవడంతో కాంట్రాక్టర్ రోడ్డు పక్క బావుల రక్షణ చేయడం లేదని ప్రచారం సాగుతుంది. గునుకుల కొండాపూర్ లో శనివారం రాత్రి కురిసిన వర్షానికి గుండ్లపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి కి సంబంధించిన వ్యవసాయ బావి పూర్తిగా ధ్వంసమై రోడ్డు పక్కన పెద్దగోతి ఏర్పడి ప్రమాద కరంగా మారింది. గత కొద్ది రోజుల క్రితం నెహ్రూ చౌరస్తా సమీపంలో ఓ బావి ఇదే మాదిరిగా కూలడం జరిగింది. రాత్రి వేళల్లో వాహనదారులు ఈ బావుల వద్ద ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉన్నాయి. ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన తర్వాత అధికారులు చేసేదేమీ లేదు. ఈ రెండు బావులు ప్రస్తుతం వాహనదారులకు అతి ప్రమాదంగా ఉన్నాయి.




# రుహానీ టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత దర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడిస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?




రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్ చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.

# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!



కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆవెం కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది. సుందర్ .సి–ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.



అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com